విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 14, ఫిబ్రవరి 2023

ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించండి

విశాలాంధ్ర - పాణ్యం : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా

పోటీ చేస్తున్న డాక్టర్ పోతుల నాగరాజు మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్,డిగ్రీ కళాశాల, ఆర్జీఎం ఇంజనీరింగ్ కాలేజీ,గురుకుల పాఠశాలలో సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోతుల నాగరాజుమాట్లాడుతూ మార్చిలో జరిగే శాసనమండలి ఎన్నికలలో ఎవరైతే నిరుద్యోగుల కోసం రాయలసీమ ప్రాంతం అభివృద్ధి కోసం రాయలసీమ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ఉద్యోగుల హక్కుల కోసం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ఈ సమస్యలపై పోరాటం చేసే పిడిఎఫ్ ఎమ్మెల్సీలు బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు గారికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి గారికి మార్చిలో జరిగే శాసనమండలి ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయ, సహాయ కార్యదర్శి ఎర్రి స్వామి, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ యువజన సమైక్య జిల్లా అధ్యక్షుడు శివకృష్ణ యాదవ్, సిఐటియు మండల కార్యదర్శి భాస్కర్, ఏఐఎఫ్బి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వనం వెంకటాద్రి, ఆర్పిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రతాప్ పాల్గొన్నారు.

బ్రహ్మ రెడ్డి వైద్యశాలపై విచారణ

విశాలాంధ్ర-బేతంచెర్ల రూరల్ : డాక్టర్ బ్రహ్మారెడ్డి వైద్యశాలపై ఆర్డీవో బృందం

విచారణ చేపట్టారు.పట్టణంలోని స్థానిక బ్రహ్మారెడ్డి వైద్య శాలలో గత నెల 26 వ తేదీన మండల పరిధిలోని బుక్కాపురం గ్రామానికి చెందిన మహిళకు డాక్టర్ రమ దేవి శస్త్ర చికిత్స చేశారు. చికిత్స వికటించి మహిళ మృతి చెందిన విషయం విదితమే.ఇదే విషయం పై సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్ స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేయగా జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఆసుపత్రిపై ఒక కమిటీని నియమించారు. కమిటిలో ఆర్డీవో వెంకట రెడ్డి, డిఎస్పీ శ్రీనివాస రెడ్డి, అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ బాలాజీ లను కమిటీ సభ్యులుగా నియమించారు. కమిటీ విచారణ లో భాగంగా బ్రాహ్మ రెడ్డి వైద్య శాలకు ఆర్డీవో నేతృత్వంలో విచారణ చేపట్టి,డాక్టర్ రమ దేవి విద్యార్హత పత్రాలు, ఆసుపత్రి అనుమతి పత్రాలను తమ స్వచ్ఛంద ధ్రువీకరణతో అందజేయాలను ఆదేశించారు. అనంతరం ఆర్డీవో వేంకట రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ అర్హత,ఆసుపత్రి అనుమతి పత్రాలను అందజేయాలని,ఆదేశించామని,అన్ని పత్రాలను అందజేసిన పిదప ఏమైనా లోటుపాట్లు ఉంటే చట్టప్రకారం చర్యలకు కలెక్టర్ కు నివేదిక అందజేస్తామని తెలిపారు.విచారణ కమిటీ వెంట తహశీల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డి,సీఐ ప్రియతమ్ రెడ్డి,ఆర్ఐ శ్రీదేవి, విఆర్వోలు, తదితరులు ,పాల్గొన్నారు.

30 కుటుంబాలు సీపీఐలో చేరిక

విశాలాంధ్ర - డోన్ : మండలంలోని తాడూరు గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 30 కుటుంబాలు సీపీఐలో చేరినట్లు

సీపీఐ చేరారు. వీరిని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎన్. రంగ నాయుడు పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఆదివారం రాత్రి జరిగిన సభకు తాడూరు సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి మాధవయ్య, ఎద్దుపెంట శాఖ కార్యదర్శి నాగప్ప అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె. రాధాకృష్ణ,సీపీఐ డోన్ మండల కార్యదర్శి పులిశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోన్ నియోజకవర్గంలో భూస్వామ్య పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ఘనత ఎర్రజెండాకు ఉందన్నారు. ప్రాణ త్యాగాలతో పేద ప్రజలకు విముక్తి కలిగించిన ఘనత సీపీఐ కి దక్కిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు ఉపాధి కావాలని, దున్నేవాడికే భూమి కావాలని వందల ఎకరాల భూ పోరాట నిర్వహించి భూములు పంచిన ఘన చరిత్ర సీపీఐకి ఉందన్నారు.అలాంటి పార్టీలో యువకులు రైతులు కార్మికులు వ్యవసాయ కూలీలు చేరాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారు ఆరవ నరసింహులు,ఆరువ పెద్ద మదిలేటి,ఆరువ చిన్న మద్దిలేటి,అరవ మల్లికార్జున, మెట్టుపల్లె నాగేంద్ర, ఉబ్బ లక్ష్మన్న, తలారి రామాంజనేయులు, పూజారి సుంకన్న, ముక్కెళ్ల సుధాకర్, కోయిలకొండ వెంకటేష్, రోశన్న ఆధ్వర్యంలో 30 కుటుంబాలు సీపీఐలో చేరడం జరిగింది.

ఉరి వేసుకుని ఇంజనీరింగ్ విద్యార్థి మృతి

విద్యార్థి మృతికి కళాశాల యాజమాన్యమే కారణం .. ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-పాణ్యం :మండల పరిధిలోని నెరవాడ సమీపంలో గల ఆర్జియం

ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న అజ్మతుల్లా ఖాన్ హాస్టల్ గదిలో ఉరివేసుకుని మృతి చెందడం జరిగిందని ఎస్సై సుధాకర్ రెడ్డి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మృతుడు కోవెలకుంట్ల మండలం బిజినవేముల గ్రామానికి చెందిన మాబుఖాన్,సహనాబి మొదటి కుమారుడు అజ్మతుల్లా ఖాన్ గా గుర్తించారు. విద్యార్థి మృతికి గల కారణాలను అనేక కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధాకర్ రెడ్డి తెలిపారు. కేసు నమోదు చేసుకొని,మృతదేహాన్ని పంచనామా నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురిలో ఉన్న మృతి చెందిన విద్యార్థి మృతదేహాన్ని విద్యార్థి నాయకులు పరిశీలించారు. ఆర్జియం కళాశాల యాజమాన్యమే విద్యార్థి మృతికి కారణమని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయ, ఏఐఎస్ఎఫ్ సహాయ కార్యదర్శి ఎర్రి స్వామి, ఆర్పిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్, జిల్లా అధ్యక్షుడు ప్రతాప్ అన్నారు. విద్యార్థి కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తామన్నారు.

విద్యార్థినీని అభినందించిన బీసీ ఇందిరమ్మ

విశాలాంధ్ర - బనగానపల్లి : రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థినీని ఇందిరమ్మ అభినందిం చారు. సోమవారం బనగానపల్లె మండలం

తమ్మడపల్లె గ్రామానికి చెందిన వైసి మద్దిలేటి కుమార్తె మధు ప్రియ ఆళ్లగడ్డ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతు" ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అరబిక్స్ ఫిట్నెస్ ఛాంపియన్ షిప్" మెరిట్ లో గోల్డ్ మెడల్ స్టేట్ లెవల్ లో స్థానం సంపాదించిన నేపథ్యం లో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి స్వగృహం నందు బిసి ఇందిరా రెడ్డి కలవగా అభినందించారు. అనంతరం బీసీ ఇందిరా రెడ్డి అమ్మాయిని ప్రశంసించి జీవితంలో చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమని మరిన్ని బహుమతులు పొందాలని పేర్కొన్నారు.

జాతి స్థాయి క్రీడా పోటీలకు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ : మండలంలోని మాయలూరు గ్రామానికి

చెందిన బొమ్మిరెడ్డి పూర్ణ తేజేశ్వర రెడ్డి జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు సంజీవగౌడ్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మాయలూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యనభ్యసిస్తున్న ఈ విద్యార్థి అండర్ 14 బాల్ బ్యాట్మెంటన్ సబ్ జూనియర్ విభాగంలో ఈనెల 16న తెలంగాణ రాష్ట్రం మంచిర్యాల జిల్లాలో జరిగే పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ప్రధానోపాధ్యాయుడు సుదర్శనరావు, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు.

సరోజినీ నాయుడు జయంతి వేడుకలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని అరుణోదయ పాఠశాలలో సోమవారం

సరోజినీ నాయుడు జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రైవేట్ పాఠశాలల నంద్యాల డివిజన్ అధ్యక్షులు అమీర్ భాష హాజరై సరోజినీ దేవి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీలలో చక్కగా పాడేవారు,కవిత్వం రాసేవారు, అనేక భాషలు మాట్లాడేవారు, ఇన్ని గుణాలు ఒక్కరిలోనే ఉన్నవారు ఎవరంటే ఆవిడే సరోజినీ దేవి అన్నారు . ఈమె ధ్వని కోకిల గానంలా ఉండేదని అందుకే ఆమెను "భారత కోకిల" అనే వారని తెలియజేశారు. తొలి మహిళా గవర్నర్గా కూడా పనిచేశారని కొనియాడారు. ప్రధానోపాధ్యాయులు ఇమామ్ హుస్సేన్,ఉపాధ్యాయులు రమీజాబి, కరుణ, షబానా, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

విశాలాంధ్ర-జూపాడుబంగ్లా : విద్యార్థుల కు ఆహార విషయంలో ఎటువంటి అశ్రద్ధ చేయొద్దని వారికి నాణ్యమైన ఆహారాన్ని మాత్రమే అందించాలని తాసిల్దార్ పుల్లయ్య యాదవ్ అన్నారు. మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల లను సోమవారం వారు సందర్శించారు. అనంతరం పాఠశాలలో ఉన్న వంట గదులను, సరుకులను, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ పుల్లయ్య యాదవ్ మాట్లాడుతూ వంట గదులను పాఠశాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం ప్రతి ఉపాధ్యాయుడు పనిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

సాగునీటి ప్రాజెక్టుల పరిశీలనను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నంద్యాల : జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పరిశీలనకు ఫిబ్రవరి 14వ తేదీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ ఆధ్వర్యంలో సీపీఐ రాష్ట్ర ప్రతినిధి బృందం మల్యాల ఎత్తిపోతల పథకం, పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి, సిద్దేశ్వరం, భానుకచెర్ల, వెలుగోడు ప్రాజెక్టులను పరిశీలించడం జరుగుతుందని, జిల్లాలోని రైతాంగం, ప్రజలు విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, సిపిఐ పట్టణ కార్యదర్శి కే. ప్రసాద్, సహాయ కార్యదర్శి జి సోమన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. ధనంజయుడు, ఇన్సాఫ్ నాయకుడు మధు భాషలు తెలిపారు. జిల్లాలోని నందికొట్కూరు, ఆత్మకూరు ప్రజలు సాగునీటికి ఉన్న నది జలాలు తాగునీటికి లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని రెండు నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వంపై ఒత్తడి తీసుకరాకపోవడం విచారకరమన్నారు. ఫిబ్రవరి 14వ తేదీన జరుగు సీపీఐ రాష్ట్ర ప్రతీనిధి బృందం ప్రాజెక్టుల పరిశీలన అనంతరం జిల్లాలో సాగునీటిలో జరుగుతున్న అన్యాయం పైన తాగనీటి సమస్య పైన రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ పర్యటన దోహదపడుతుందని, జిల్లాలోని రైతులు, ప్రజలు విరిగా పాల్గొని జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

విశాలాంధ్ర-జూపాడుబంగ్లా : రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ రాష్ట్ర బృందం పర్యటిస్తున్న ప్రాజెక్టుల పరిశీలన 14 న, ముచ్చుమర్రి,పోతిరెడ్డీపాడు, బనాకచర్ల, సిద్దేశ్వరం ప్రాజెక్టు ల పరిశీలన కు సిపిఐ రాష్ట్ర కార్యదర్శిమాజీ ఎమ్మెల్యే రామకృష్ణ,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఓబులేసు,అక్కినేని వనజ, గుజ్జుల ఈశ్వరయ్య, జంగాల అజయ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్య, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్ బాబు, కర్నూలు నంద్యాల ఉమ్మడి జిల్లా కార్యదర్శి లు గిడ్డయ్య, రంగనాయుడు, వస్తున్నారని ప్రజలు రైతులు విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా నాయకులు రమేష్ బాబు పిలుపునిచ్చారు. నందికొట్కూరు నియోజవర్గం రైతాంగం నిరుద్యోగు లు ప్రజలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.నాయకులు నాగన్న,శేఖర్,రాజు,సుధాకర్ పాల్గొన్నారు.

మురుగు నీటి సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర - డోన్ : పట్టణంలోని త్రివర్ణ కాలనీలో డ్రైనేజీ కాలవలను మురుగునీటిని పరిష్కరించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి బి.నారాయణ, దళితులకు పోరాట సమితి జిల్లా నాయకులు కే ప్రభాకర్ లు అన్నారు. సోమవారం డోను పట్టణంలో త్రివర్ణ కాలనీ గవర్నమెంట్ స్కూల్ దగ్గర డ్రైనేజ్ కాలవలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మురుగునీరు రోడ్డుపైకి ఎక్కి పారుతూ ఉన్నదన్నారు. గవర్నమెంట్ స్కూలు కూడా ఉన్నదని, ఆ కాలువ పక్కనే భోజనము శాల దగ్గర మురుగు నీరు మడుగై దుర్వాసనతో పిల్లలు అల్లాడుతున్నారన్నారు. మురుగు నీటి పై వున్న ఈగలు దోమలు పక్కనే గవర్నమెంట్ స్కూల్ లో మధ్యాహ్నం పిల్లలు తినే ఆహారం పైన వాలుతున్నాయన్నారు. ఆ కలుషిత ఆహారం వలన మలేరియా టైఫాడు విషపు జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. కావున తక్షణమే ఆ మురుగునీరు డ్రైనేజ్ కాలువలో కలిపి , మురుగు నీటి ని పరిష్కరించాలని



కోరుతూ, మున్సిపల్ అధికారులు ఆఫీసులకే పరిమితం కాకుండా కాలనీలలో విపరీతంగా సమస్యలు ఉన్నా అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారన్నారు. తక్షణమే సమస్య ను పరిష్కరించాలని లేనియెడల మున్సిపల్ ఆఫీస్ దగ్గర ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జి.కుమార్,రాజు, గోపాలు తదితరులు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ అధ్యక్ష,కార్యదర్శుల ఎంపిక

విశాలాంధ్ర-అవుకు : అవుకు నుండి బనగానపల్లె రోడ్డులో తిరిగే ఆటో



కార్మికుల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శివ బాలకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నూతన కమిటీ అధ్యక్షునిగా నాగాంజనేయులు, కార్యదర్శిగా బాల ఉసేనీలను ఏకగ్రీవంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు ఏఐటీయూసీ తమపై నమ్మకం ఉంచి నాయకత్వం అప్పజెప్పినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. తాము కార్మికుల సంక్షేమం కోసమే పోరాడుతామని తెలియజేశారు. ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులకు యూనియన్ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు, విజయ్ నాయక్, హుస్సేనయ్య, రహంతుల్లా, మధుసూదన్, కార్తీక్, వెంకట శివ, బాలు నాయక్, సులేమాన్ పాల్గొన్నారు.

గ్రామంలో ఉచిత పశు వైద్య శిభిరం

విశాలాంధ్ర - పాములపాడు : మండల పరిధిలోని తుమ్మలూరు గ్రామంలో

పశువైద్యాధికారి అనిల్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పశువులలో సంవత్సరానికి ఒక దూడను ఎలా పొందాలి, దూడలకు నట్టల నివారణ ప్రాముఖ్యత, పోషకాహార లోపాలు మరియు దాని నివారణ తదితర విషయాలు పశువుల అధికారులకు సూచించారు, పసుగ్రాసానికి సంబంధించి రానున్నవేశంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపారు, అనంతరం 5 పాడి పశువులకు చికిత్స, 2 చూడి పశువులకు హిమోగ్లోబిన్ పరీక్ష నిర్వహించి మినరల్ మిక్చర్, కాల్షియం టానిక్ లు ఇవ్వడం జరిగింది, 8 ఎద్దులకు, ఆవులకు చికిత్స అందించడం జరిగింది బలహీనమైన పశు వులకు ఉచితగా కాల్షియం టానిక్స్,లివర్ టానిక్, నులిపురుగుల మందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంటాస్ కంపెనీ ప్రతినిధి నరసింహ రావు, సై ఇ సి కంపెనీ ప్రతినిధి లక్ష్మణ రావు, నాచురల్ రెమిడీ స్ శరత్, సిబ్బంది మున్వర్ బాషా,పాడి రైతులు బి.నాగిరెడ్డి, సవరయ్య, అబ్దుల్లా పాల్గొన్నారు.

పట్టుబడిన వాహనాల వేలం

విశాలాంధ్ర-బనగానపల్లి: మద్యం రవాణా చేస్తూ పట్టుబడిన వాహనాలను వేలం వేయడం ద్వారా 1,07,190 ఆదాయం వచ్చినట్లు డోన్ డిఎస్పి.శ్రీనివాసరెడ్డి, సెబ్ సీఐ సుభాషిని, సీఐ సుబ్బరాయుడు, ఎస్సై రామిరెడ్డి తెలిపారు. బనగానపల్లె పోలీసు స్టేషనులో ఎక్సైజ్ కేసులలో సీజ్ చేసిన మోటారు సైకిళ్ళు 23, కార్ 1, ఆటో 4 మొత్తం 28 వాహనాలను వేలం పాట నిర్వహించగా వేలం పాట దారులు వేలంలో 07 మోటారు సైకిళ్లను తగ్గించుకున్నందుకు తెలిపారు. ఈ వేలం పాటలో 07 వాహనాలకు, 1,07,190/- రూపాయలు వచ్చినట్లు తెలిపారు.

ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుడు రామాచారి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా పాదయాత్ర చేస్తున్న సందర్భంలో రాజకీయంగా ప్రాధాన్యత లేని కొన్ని సామాజిక వర్గాలకు అందులో ముఖ్యముగా విశ్వబ్రాహ్మణులకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పిస్తూ శాసనమండలి సభ్యులుగా (ఎమ్మెల్సీ)గా నియమిస్తామని మాట ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారు కావున తన మాటను నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అతి త్వరలో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న శాసనమండలి (ఎమ్మెల్సీ) సభ్యులను పూర్తి చేస్తున్న సందర్భంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి గతంలో మాట ఇచ్చినట్లుగా విశ్వబ్రాహ్మణులకు అందులో రాయలసీమ ప్రాంతానికి ప్రాధాన్యతను ఇచ్చి శాసనమండలి(ఎమ్మెల్సీ) సభ్యులుగా నియమించాలని జగన్ కోరారు.

హజ్ యాత్రను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - నంద్యాల : 2023 హజ్ యాత్రకు వెళ్లాలనుకునే నంద్యాల జిల్లా ముస్లింవాసులు నేషనల్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఉచిత హజ్

సేవా కేంద్ర సేవలను ఉపయోగించుకోవాలని ఎమ్మెల్సీ యస్. ఇషాక్ భాషా పేర్కొన్నారు. నేషనల్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన 2023 హజ్ యాత్రకు సంబంధించిన గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసారు. జిల్లా హజ్ సేవాసమితి అధ్యక్షులు, నేషనల్ విద్యాసంస్థల అధినేత డా.యస్.ఇంతియాజ్ అహ్మద్ అధ్యర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఇషాక్ భాషా మాట్లాడుతూ 2023 సంవత్సరం హజ్ యాత్రకు దరఖాస్తు చేసుకోవడానికి మార్చి 10వ తేదీ చివరి తేదిగా హజ్ కమిటీ ఆఫ్ ఇండియా వారు నిర్ణయించారని, ఈ సంవత్సరం హజ్ యాత్రికులకు విజయవాడలోని గన్నవరం విమానాశ్రయం ఎంబరకేషన్ పాయింట్ గా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. హజ్ యాత్రకు గతంలో ఉన్న రిజిస్ట్రేషన్ ఫీజు 300/- ను ఈ సంవత్సరం రద్దు చేసినట్లు తెలిపారు. విజయవాడలో హజ్ హౌస్ నిర్మాణానికి ముఖ్యమంత్రి జగన్ ఆమోదముద్ర వేయడం జరిగిందని, త్వరలో నిర్మాణం పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మౌలానా ముఫ్తీ రఫీ సాహెబ్, మహబూబ్ బాషా సాహెబ్, హాఫిజ్ అబ్దుల్ హాది, రహంతుల్లా, ఇద్రుష్ సాహెబ్, షరీఫ్ సాహెబ్, అబ్దుల్ సలాం, గనీ మియ్య, అబ్దుల్ ఖదీర్, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

వందశాతం ఇంటి పన్నులు వసూలు చేయాలి

విశాలాంధ్ర - చాగలమర్రి : గ్రామ పంచాయతీల్లో వందశాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని ఈవోపీఆర్డీ నాగేంద్రయ్య తెలియజేశారు. చాగలమర్రి.. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పరిధిలో ప్రతి ఇంటికి పన్ను వసూలు చేయాలన్నారు. అలాగే పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. రానున్న వేసవి కాలం నేపథ్యంలో ప్రజలు ఎలాంటి నీటి కష్టాలు రాకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఈఓ సుదర్శనావు,పంచాయితీ కార్యదర్శు లు,సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రాజెక్టుల పరిశీలనలో పాల్గొన్న సీపీఐ నాయకులు

విశాలాంధ్ర - నంద్యాల : రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 13నుండి 24వ తేదీ వరకు

రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రాజెక్టుల పరిశీలనలో భాగంగా కర్ణాటకలోని హెూస్పేట్ తుంగభద్ర డ్యామ్ పై అప్పర్ భద్ర ప్రాజెక్టుకు నిధులు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వానికి నిరసనగా సిపిఐ రాష్ట్ర బృందం ప్రాజెక్టుల పరిశీలనలో భాగంగా తుంగభద్ర నదిపై నుండి రామకృష్ణ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.రామాంజనేయులు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకయ్య, రాధాకృష్ణ, నాగరాముడు పాల్గొన్నారు.

ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న యాజమాన్యం

విశాలాంధ్ర - బనగానపల్లి : జయజ్యోతి సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం ప్రజల ఆరోగ్యంతో చెలగాట మాడుతుందని ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి డి.శివబాలకృష్ణా విమర్శించారు. సోమవారం పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ డి.శివ బాల కృష్ణ మాట్లాడుతూ బనగానపల్లె మండలం, ఎనకండ్ల గ్రామంలో ఉండే జయ జ్యోతి సిమెంట్ ఫ్యాక్టరీ కి స్థానిక రైల్వే స్టేషన్ నుంచి బొగ్గు రవాణా జరుగుతుందన్నారు.టిప్పర్లు లారీలు అధిక లోడుతో రోడ్డు పై వెళ్లడం వల్ల రోడ్డుపై బొగ్గు పడడం వల్ల బైకులు స్కిడ్ అయి కిందపడి దెబ్బలు తగులు తున్నాయని, బొగ్గు వాహనాలు తిరగడం వల్ల గాలిని కలుషితం చేసిప్రజలకు శ్వాసకోశ వ్యాధులు, గుండె జబ్బులు అధిక మయ్యేలా చేస్తున్నాయని ఆరోపించారు.ఫ్యాక్టరీ యాజమాన్యం దీనికి బాధ్యత వహిస్తూ వారి ట్రాన్స్పోర్ట్ లోడు తగ్గించి ,రోడ్డు వెంట పడకుండా చూడాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఫ్యాక్టరీ ముట్టడిస్తామని హెచ్చరించారు.

త్వరలో శనగల కొనుగోలు కేంద్రాలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : రబీలో సాగుచేసి సెనగ పంటను చేతికందుకుంటున్న రైతులు తక్కువ ధరకే శనగలను అమ్ముకోవద్దని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని ఆర్ బి కే నందు ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంస్థ నాఫెడ్ ఆధ్వర్యంలో శనగల కొనుగోలు కేంద్రాలను త్వరలో ఏర్పాటవుతాయని తెలిపారు. శనగలను క్వింటా రు 5335లకు కొనుగోలు చేస్తారని తెలిపారు. అయితే ఈ క్రాప్ నమోదు చేసుకుని ఈ కేవైసీ పూర్తి చేయించుకున్న రైతులు మాత్రమే అర్హులన్నారు. రైతులు సంబంధిత ఆర్ బి కే లలో తమ పేర్లను ఈ పంట జాబితాలో చూసుకోవాలని కోరారు. తొందరపడి ఎట్టి పరిస్థితుల్లో రైతులు తక్కువ ధరకు శనగలను అమ్ముకోవద్దని కోరారు.మండలంలోఇంకా 1050మంది రైతులు ఈ కేవైసీ చేయించుకోలేదని, వారు సమీపంలోని పోస్ట్ ఆఫీసు నందు ఈ కేవైసీ చేయించుకుని పిఎం కిసాన్ డబ్బులను పొందాలని తెలిపారు. విఏఏ సుబ్రహ్మణ్యం ఉన్నారు.

వరుస దొంగతనాలతో ప్రజల్లో ఆందోళన

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : పట్టణంలో గత కొన్ని నెలలుగా దొంగలు స్వైరవిహారం చేస్తున్నారు. అనేక ఇళ్లలో దొంగలు పడుతుండడంతో స్థానికులు హడలిపోతున్నారు. స్వరాజ్ నగర్ లోని డాక్టర్ నాగరాజు ఇంట్లో బీరువా తాళాలు పగలగొట్టి 4 తులాల బంగారు, రూ.40 వేల నగదు అపహరించికెళ్లారు. దొంగల బెడద నుంచి పట్టణ ప్రజలకు రక్షణ కల్పించాలని పోలీసులను పట్టణ ప్రజలు కోరుతున్నారు.

మద్యం సీసాతో వ్యక్తిపై దాడి

విశాలాంధ్ర-రుద్రవరం : మద్యం మత్తులో మాట మాట పెరిగి మద్యం సీసాతో వ్యక్తిపై దాడి చేసిన సంఘటన సోమవారం మండల కేంద్రంలోని మద్యం దుకాణం వద్ద చోటుచేసుకుంది. సోమవారం గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రంలోని బెస్తకాలని కి చెందిన గుట్టన్న , అదే కాలనీకి చెందిన బ్రహ్మం అనే వ్యక్తి మద్యం తాగేందుకు మద్యం దుకాణం వద్దకు వెళ్లి మద్యం సేవించి ఇద్దరి మధ్య మాట మాట పెరిగి బ్రహ్మం అనే వ్యక్తి గుట్టన్నను తన చేతిలోని మద్యం సీసాను పగలగొట్టి పొడిచారన్నారు. రక్త గాయాలతో పడిన గుట్టన్నను అక్కడే ఉన్న కొందరు వ్యక్తులు స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా , విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దాడికి పాల్పడిన వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. గాయాల పాలైన వ్యక్తిని మెరుగైన వైద్యం కోసం ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు .

జబ్బులు తగ్గలేదని వివాహిత ఆత్మహత్య

విశాలాంధ్ర-రుద్రవరం : జబ్బులు తగ్గలేదని జీవితంపై విరక్తి చెంది వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన డి కొట్టాల గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది . సోమవారం ఎస్సై నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు డి కొట్టాల గ్రామానికి చెందిన నరసింహారెడ్డి , రామలింగమ్మ ల కూతురు జయలక్ష్మి 23 సంవత్సరాలు. ని అవుకు మండలం పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహము చేశారన్నారు. తరచుగా ఇటీవల వివిధ రకాల కు చెందిన జబ్బులు రావడంతో పుట్టింటికి వచ్చిందన్నారు. జబ్బులను నయం చేసే క్రమంలో పలు వైద్యశాలలకు తీసుకెళ్లి చూపించడం జరిగిందన్నారు. ఎన్ని ఆసుపత్రులకు తీసుకెళ్లి చూపించిన జబ్బులు నయం కాలేదు అన్నారు. ఇదే క్రమంలో సోమవారం ఇంటిలో ఎవరు లేని సమయంలో జీవితంపై విరక్తి చెంది మినుము పంటకు చల్లే గులికలను మింగిందన్నారు. పొలం దగ్గర ఉన్న తల్లిదండ్రులకు విషయం తెలిసి వెంటనే నంద్యాల వైద్యశాలకు చికిత్స కోసం తరలించగా చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందడం జరిగిందన్నారు. మృతురాలి తల్లి రామలింగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని తంతతెలిపారు.

ఎరువును రైతులు సద్వినియోగపరచుకోవాలి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: అందుబాటులో ఉన్న వర్మి కంపోస్ట్ ఎరువును రైతులు సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి రాఘవరెడ్డి కోరారు. సోమవారం మండలంలోని ఇటిక్యాల గ్రామపంచాయతీ పరిధిలోని సంపద సృష్టికేంద్రం నందు వర్మి కంపోస్ట్ ఎరువును ఆయన పరిశీలించారు. వర్మి కంపోస్ట్ ఎరువు వాడకం వలన భూసారం పెరిగి, తెగుల శాతం తగ్గి పంట దిగుబడి పెరుగుతుందని ఆయన తెలిపారు. రైతులు సద్వినియోగపర్చుకోవలని ఆయన కోరారు.

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, మంగళవారం 14, ఫిబ్రవరి 2023

సాధన చేస్తే ఏదైనా సాధ్యమే

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నిరంతరం సాధన చేయడం ద్వారా జీవితంలో సాధించడం ఏదైనా సాధ్యమేనని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు, ప్రదీప్ అకాడమీ డైరెక్టర్ సాయి ప్రదీప్‌లు అన్నారు. సోమవారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నమూనా సబ్‌ఇన్స్పెక్టర్ ఎస్సై పరీక్షలు నగరంలో ఎస్‌విఆర్ కోచింగ్ సెంటర్, ప్రదీప్ అకాడమీలో నిర్వహించారు. ఎస్.వి.ఆర్ కోచింగ్ సెంటర్ నందు నమూనా ప్రశ్న పత్రాలను జిల్లా సహాయ కార్యదర్శి బిసన్న జిల్లా ఉపాధ్యక్షులు రాజీవులు ఆవిష్కరించగా ,ప్రదీప్ అకాడమీ నందు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రదీప్ అకాడమీ డైరెక్టర్ సాయిప్రదీప్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు శరత్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు, సాయి ప్రదీప్ లు మాట్లాడుతూ ఏ పోటీ పరీక్ష అయిన నమూనా పరీక్ష రాయడం వల్ల మెలకువలు తెలుసుకుని సమయం వృధా కాకుండా ధైర్యంగా రాయగలుగుతారన్నారు. ప్రాక్టీసు చేయనివారు డైరెక్టు మెయిన్ పరీక్షలో ఓఎంఆర్ సీట్ లోబబ్లింగ్ చేయడంలో తప్పులు చేయడం సమాధానం తెలిసి సమయం వృధా కావడం వలన మార్కులు పోగొట్టుకుంటున్నారన్నారు. ఇలాంటి వాటిని అధిగమించేందుకు నమూనా పరీక్షలు వ్రాయటం మేలన్నారు. సాధన చేయడం ద్వారా అసాధ్యాన్ని కూడా సుసాధ్యం చేయొచ్చని పట్టుదల సాధన ఉంటే విజయం సాధించవచ్చని తెలిపారు.నగరంలోఎస్.వి.ఆర్ కోచింగ్ సెంటర్ నందు 170 మంది అభ్యర్థులు, ప్రదీప్ అకాడమీ నందు 80మంది ఎస్సై పరీక్ష రాసే అభ్యర్థులు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్ష రాయడం జరిగిందని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బిసన్న తెలిపారు. ఏఐవైఎఫ్ నగర నాయకులురామచంద్ర,చంటి,బాబయ్య,రమేష్,పాల్గొన్నారు.

అర్హత ఉన్న మంజులకే అంగన్వాడి టీచర్ పోస్ట్ ఇవ్వాలి

విశాలాంధ్ర - కర్నూలు : దేవనకొండ మండలం తువ్వదొడ్డి గ్రామ అంగన్‌వాడీ పోస్టు అన్ని అర్హతులు ఉన్న ఆర్ మంజులకే ఇవ్వాలని సీపీఐ నగర కార్యదర్శి పీ. రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ కర్నూల్ నగర సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు గాంధీ విగ్రహం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంకు హాజరైన నగర కార్యదర్శి పి. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కర్నూలు జిల్లా దేవనకొండ మండలం తువ్వదొడ్డి గ్రామానికి చెంఇన ఆర్ మంజులకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ మేరకు అంగనవాడి టీచర్ పోస్టుకు అప్లై చేసుకోవడం జరిగిందన్నారు. రిజర్వేషన్ ప్రకారం ఓసీ ఈడబ్ల్యూఎస్ క్రింద ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చింది. ఆర్ మంజుల అప్లై చేసుకోవడం జరిగిందన్నారు. ఆర్ మంజులను కాదని ఎలాంటి అర్హత లేనటువంటి జి.సరితకి మంత్రి అండదండలు ఉండడంతో పోస్టింగ్ ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.ఎలాంటి అర్హత లేనటువంటి అభ్యర్థిని రద్దుచేసి తక్షణమే ఆర్ మంజులకు అంగన్వాడి టీచర్ పోస్టులు ఇవ్వాలని ఈ పోస్టింగ్ ఇవ్వడంలో ఐసీడీఎస్ పీడీ కుమారి పూర్తిగా అధికార పార్టీకి కొమ్ము కాసే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. పీడీ పైన కలెక్టర్ చర్యలు తీసుకొని పత్తికొండ సీడీపీఓను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లక్షల రూపాయలు సీడీపీవోకి విడికి చేతులు మారాయని గ్రామాల్లో ప్రజలు అనుకుంటా ఆరోపించారు. జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేయించి అర్హుల కు న్యాయం చేయాలని కోరారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు నగర కార్యదర్శి బిసన్న,సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు ఏ.ఈశ్వర్, గ్రామ ప్రజలు సూరన్న, కాంతారెడ్డి,సుధాకర్. వడ్డేసుంకన్న,బలరాముడు,కమల్ సాహెబ్,మస్తాన్,అల్లాప్రకాష్,బోయ మునెప్ప,భూషణ్,రామ్మోహన్‌రెడ్డి,దామోదర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, సుధాకర్ రెడ్డి, సర్వోత్తమ్ రెడ్డి, వడ్డే జయన్న,వడ్డే మద్దిలేటి ,ఎల్లారెడ్డి, జి ప్రతాప్ రెడ్డి వెంకట్ రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రైతులు పొలాలకు వెళ్లే దారిని చూపండి

విశాలాంధ్ర - హొళగుంద : మండల పరిధిలోని పెద్ద హేటలోని రైతులకు వెళ్లే పొలం దారిని చూపాలంటూ సీపీఐ మండల కార్యదర్శి కలప్పాచారి, సీపీఐ మండల సహాయ కార్యదర్శి కె.రంగన్న,సిపిఎం మండల రైతు సంఘం అధ్యక్షుడు లింగంపల్లి వెంకటేష్ సోమవారం తహశీల్దార్ హుస్సేన్ సాబ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల సహాయకార్యదర్శి రంగన్న మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి రైతులు పొలాలకు పాత దారిలో వెళుతున్నారని ఇదే దారిలోనే రాకపోకలు కొనసాగిస్తూ పంటలను పండిస్తున్నారని పొలాలకు వెళుతున్నారని అయితే కొందరు దౌర్జన్యంగా దారి లేదంటూ అడ్డు తగులుతున్నారని ఆరోపించారు. రెవెన్యూ అధికారులు రైతుల పొలాలకు వెళ్లే దారిని చూపించి రైతుల రాకపోకలకు ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలని కోరారు. రైతులు ఈరన్న,రవి,నరసమ్మ,సుభాన్, ఊబేదుల్లా ,హండి,సాదిక్,జక్రియ,సనావుల్లా,జక్రియ,హెూటల్ సాదిక్,తదితరులు పాల్గొన్నారు. తహశీల్దార్ హుస్సేన్ సాబ్ మాట్లాడుతూ సర్వేయర్‌తో కొలతలు చేసి రైతులకు దారి చూపించి న్యాయం చేస్తామన్నారు.

అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ కల్పించాలి

విశాలాంధ్ర-ఆస్పరి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు దేశంలో రక్షణ కల్పించాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి మహేష్, జిల్లా సహాయ కార్యదర్శి ముద్దు రంగన్న లు డిమాండ్ చేశారు. సోమవారం దళిత వాడలలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ డిహెచ్‌పిఎస్ నాయకులు కృష్ణ మూర్తి అధ్యక్షతన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ గతంలో మండల కేంద్రంలోనే స్థానిక చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసినప్పుడు అధికారులు కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేసి, పార్క్ ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగిందని కానీ ఇంతవరకు అధికారులకు ఆ విధంగా చర్యలు చేపట్టడంలో విఫలం చెందారని ఆరోపించారు. తక్షణమే అంబేద్కర్ విగ్రహం చుట్టు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. మండలంలో దళిత కాలనీలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని, డ్రైనేజీ, నీటి సమస్య, సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని, ఎస్సీ ఎస్టీలు కేటాయించిన సబ్ ప్లాన్ నిధులు దళితులకే కేటాయించాలని, గత మూడు సంవత్సరాల నుండి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లిస్తున్నారని, ఎస్సీ ఎస్టీలకు కేటాయించిన పథకాల్లో కోత విధించడం జరుగుతుందని బడ్జెట్లో నిధులు కేటాయిస్తున్నారే గాని వినియోగంలో చొరవ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తహసిల్దార్ కుమారస్వామికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. సీపీఐ మండల కార్యదర్శి విరుపాక్షి, డిహెచ్‌పిఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు రంగన్న,ఏఐవైఎఫ్‌మండల కార్యదర్శిరమేష్, రామ చంద్ర, రాజు, దేవదాసు, రంగన్న, వులికొండ, హరికృష్ణ, దశరథ్, విజయ్, శంకర్, కుమారు, కాశన్న, వీరభద్రి, నాగన్న, ఓబులేసు లు పాల్గొన్నారు.

నీటి ప్రాజెక్టుల పరిశీలన యాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - సి.బెళగల్ : సీపీఐ రాష్ట్ర ఆధ్వర్యంలో చేపట్టిన నీటి ప్రాజెక్టుల పరిశీలన యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ, సీపీఐ మండల కార్యదర్శి బి. రాజు అన్నారు. సోమవారం మండల కేంద్ర మైన సిబెలగల్‌లో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ ఈనెల 13 నుండి తుంగభద్ర ప్రాజెక్టు నుండి తలపెట్టిన నీటి ప్రాజెక్టుల పరిశీలన యాత్ర రేపు వేదవతి ప్రాజెక్టు పరిశీలన చేసుకుని ఉదయం 11 గంటలకు సి.బెళగల్ చేరుకుంటారని ఇక్కడ నుండి గుండ్రేవుల గ్రామాన్ని చేరుకొని అక్కడ గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణ విషయాలపై వివరాలు తీసుకొని నిర్మాణం ఎందుకు నిలిపివేశారని ఆనిర్మాణానికి తక్షణమే ప్రభుత్వం స్పందించి రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి ప్రాజెక్టుల నివేదికలు తయారు చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లే కార్యక్రమం సీపీఐ నాయకత్వం చేపట్టారని వారు అన్నారు. రేపు జరగబోయే పరిశీలన యాత్రలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణతోపాటు సీపీఐ రాష్ట్ర నాయకత్వం ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకత్వం అలాగే సీపీఐ జిల్లా నాయకత్వం ,వ్యవసాయ కార్మిక సంఘం నాయకత్వం ఇతర సీపీఐ,ఏఐటిసి అనుబంధ ప్రజా సంఘాల నాయకత్వం అలాగే కోడుమూరు నియోజకవర్గంలో ఉన్నటువంటి కోడుమూరు, గూడూరు, సి బెళగల్ సీపీఐ నాయకత్వం మరియు కార్యకర్తలు అందరూ పాల్గొంటారని వారితో పాటు ఇక్కడి ప్రాంతాల్లో ఉన్నటువంటి రైతు కూలీలు పెద్ద ఎత్తున ఈ పరిశీలన యాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. సి.బెలగ పట్టణ నాయకులు శేషు, ఫకీరన్న, బాలు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర - పత్తికొండ : ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.నబి రసూల్, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎన్.కృష్ణయ్య లు డిమాం డ్ చేశారు. సోమవారం సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూల్ రోడ్డు లోని నల్లగుట్ట కొండ దగ్గర సర్వేనెంబర్ 699లో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు, వివిధ రంగాలలో పనిచేస్తున్న అసంఘటిత రంగ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీకాంతరెడ్డికి వినతిపత్రం సమర్పిం చారు. ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షులు నెట్టికంటయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ తుగ్గలి మండల కార్యదర్శి సుల్తాన్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి రంగన్న, సిపిఐ జిల్లా సమితి సభ్యులు కారన్న, నాయకులు మాదన్న, గుండు భాష, రామచంద్ర,రాజప్ప,ఉచ్చన్న,లక్ష్మన్న పాల్గొన్నారు.

సాఫ్ట్ బాల్ క్రీడాకారులకు అభినందన

విశాలాంధ్ర- కర్నూలు లీగల్ : ఒరిస్సా రాష్ట్రం ఇండోర్‌లో జరిగిన 44వ సీనియర్ జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్‌లో సీనియర్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన ఆంధ్రప్రదేశ్ జట్టులో కర్నూలు జిల్లాకు చెందిన రవి, సీనియర్ బాలికల విభాగంలో కళ్యాణి 5వ స్థానంలో ఉండటం జిల్లాకు గర్వకారణం అని సాఫ్ట్ బాల్ కార్యదర్శి అన్నారు. సోమవారం స్థానిక బిర్లా గేట్‌లోని సాఫ్ట్ బాల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఫిసికల్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైసింగ్ సెక్రటరీ జాకిర్ హుస్సేన్ ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన రవిని మెడల్‌తో పాటు బొకేతో సత్కరించి అభినందలు తెలియ చేసి మాట్లాడారు. చదువుతో పాటు క్రీడలకు ప్రోత్సాహించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. క్రీడా కారులకు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు లభించే అవకాశం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ని ఇంతటి ఉన్నత స్థాయి కి తీసుకెళ్లిన సాఫ్ట్ బాల్ సిఈఓ. వేంకటేశులు గారిని ప్రసంశించారు. జిల్లా సాఫ్ట్ బాల్ సంఘం కార్యదర్శి కొమ్మవారి విజయ్, జాయింట్ సెక్రటరీ ఉమా మహేశ్వరి, మరియు సీనియర్ క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

అప్పర్‌భద్ర నిర్మాణంతో సీమకు అన్యాయం

విశాలాంధ్ర - దేవనకొండ : కర్ణాటకలో భద్రా నదిపై 30 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించే అప్పర్‌భద్ర ప్రాజెక్టు వల్ల సీమకు అన్యాయం జరుగుతుందని ఏపీ రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం. జగదీష్, మండల కార్యదర్శి శివశంకర్‌లు అన్నారు. రాయలసీమకు నీళ్లు అందకపోవడంతో రాయల సీమగా మారే పరిస్థితి కర్ణాటక,కేంద్ర ప్రభుత్వం నిర్ణయాల వల్ల కరువు స్థితికి కారణమవుతా రన్నారు. ఎగువ రాష్ట్రాల నుండి వచ్చిన వరద నీళ్లపై ఆధారపడి ఉన్నామని, తెలంగాణ రాష్ట్రం అక్రమ ప్రాజెక్టు ల వల్ల నష్టం జరుగుతుందని,అప్పర్‌భద్ర వల్ల తుంగ భద్ర నుండి వచ్చే నీళ్ల వచ్చే పరిస్థితి లేదని, అధిక వర్షాలు కురిసి పై రాష్ట్రాలలో వరదలు వస్తేనే శ్రీశైలం ప్రాజెక్టు నీళ్లు వస్తాయని లేకపోతే సీమకు అదోగతేనన్నారు. సీమ నీటి వాటాలో కోతలు తప్ప పూర్తి స్థాయి లేదన్నారు.జిల్లాలో వేదావతి, గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని, పెండింగ్ ప్రాజెక్టు లు పూర్తి చేయాలని కోరారు.

పప్పు శనగకు గిట్టుబాటు ధర కల్పించండి

విశాలాంధ్ర - మద్దికెర : రైతులు పండించిన పప్పుషనుగా పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హనుమప్ప కోరారు.ఈ మేరకు ఇంచార్జ్ తాసిల్దార్ నాగరాజుకు సిపిఐ రైతు సంఘం నాయకులు వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పప్పు శనగకు రూ.ఏడువేల రూపాయలతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.దళారులను నమ్మే రైతులు మోసపోతున్నారని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలను చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నాగరాజు,కోదండరాముడు,రంగ నాయకులు వీరాంజనేయులు,అయ్యన్న పాల్గొన్నారు.

అప్పర్ భద్ర నిర్మాణాన్ని తక్షణమే ఆపాలి

విశాలాంధ్ర - కర్నూలు : కర్ణాటక రాష్ట్రంలో నిర్మాణం చేయుచున్న అప్పర్భద్ర ప్రాజెక్టును తక్షణమే నిలుపుదల చేయాలని ఏపీ రైతు సంఘం, రైతు సంఘాలు ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు .పొమవాకం ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎ.కృష్ణ అధ్యక్షత వహించారు . ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ,ఏపీ రైతు సంఘం జిల్లా సమితి ప్రధాన కార్యదర్శి కె.జగన్నాథం, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి అంజిబాబు,రైతు స్వరాజ్య వేదిక జిల్లా కన్వీనర్ పోతుల శేఖర్,రైతు కూలీ సంఘం నాయకులు సుంకన్న,వెంకటేశ్వర్లు ,రైతు నాయకులు రామకృష్ణారెడ్డి,చేతివృత్తుదారుల సంఘం జిల్లా కన్వీనర్ గురుశేఖర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి.నగేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజకీయ స్వప్రయోజనం కోసం కర్ణాటక రాష్ట్రంలో నిర్మాణం జరుగుతున్న అప్పర్‌భద్ర ప్రాజెక్టుకు 5300కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం రాయలసీమను ఎడారిగా చేయడమే తప్ప మరొకటి కాదని వారు విమర్శించారు. పోలవరానికి నామ మాత్రమే నిధులు ఇచ్చి కర్ణాటక రాష్ట్రంలో ఎన్నికల నేపథ్యంలో వేలకోట్ల రూపాయలు ఇవ్వడం ఫలితంగా దిగువనున్న కర్నూలు,కడప,అనంతపురం జిల్లాలో ఎడారిగా మారడానికి అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు సంఘం కర్నూలు మండల కార్యదర్శి మృత్యుంజయ,కల్లూరు మండలం రైతు సంఘం నాయకులు హరిబాబు, సిఐటియు నగర నాయకులు నరసింహులు ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్, నాయకులు రాధాకృష్ణ, కుమార్, వలి సీపీఐ ఎంఎల్ నాయకులు వెంకటస్వామి రైతు సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సకాలంలో ఇంటి పన్నులు వసూలు చేయండి

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలోని 17గ్రామపంచాయతీలో 2022 నుండి 2023వ ఆర్థిక సంవత్సరం సంబం ధించి ఇంటి పన్నులు కొళాయి పన్నులను సకాలంలో వసూలుచేయాలని మండల ఈఓపీఆర్‌డి చంద్రమౌళీశ్వరగౌడ్ సోమవారం విజ్ఞప్తి చేశారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామ కార్యదర్శులు గ్రామాల్లో మొఖం వేసి 100% ఇంటి పన్నులు కొళాయి పన్నులు వసూలు చేయాలని కోరారు. ఈ నెలాఖరు లోపల ఇంటి పన్నులు, కొళాయి పన్నులను వసూలు చేయాలని చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇంటి పన్నులు కొళాయి పన్నులు వసూలు చేస్తే గ్రామ అభివృద్ధి జరుగుతుందని అలాగే ప్రజా సమస్యలు తీరడానికి అనుకూలమవుతుందని స్పష్టం చేశారు. గ్రామ కార్యదర్శులు నిర్లక్ష్యం వహించకుండా ఇంటి పన్ను కొళాయి పన్నులను త్వరితగతిన వసూలు చేయాలని అన్నారు.

అంతర్జాతీయ సైన్స్ క్విజ్ పోటీలలో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయి సైన్స్ క్విజ్ ఛాంపియన్షిప్ పోటీలలో రెండవ దశ దక్షిణ భారతదేశ స్థాయి లెవెల్ పోటీల్లో కర్నూలుకు చెందిన రవీంద్ర విద్యానికేతన్ పాఠశాల ఏడవ తరగతికి చెందిన ఎం.కే ఆదిత్య, మాంటిసోరి ఏ .క్యాంపు పాఠశాల ఏడవ తరగతి ఎల్. పవన్ సందేశ్ రెడ్డి గ్రూపు ప్రథమ స్థానం గెలుచుకుంది. ఎస్.వి సుబ్బారెడ్డి ఫౌండేషన్, అసోసియేషన్ ఆఫ్ అలియన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఇంటర్నేషనల్ జిల్లా 117 కర్నూల్ ల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో కర్నూలు జిల్లా నుంచి జూనియర్ విభాగంలో విజేతలుగా నిలిచి, తదుపరి దక్షిణ భారత స్థాయి లెవెల్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది .దక్షిణ భారత స్థాయిలో జరిగిన పోటీల్లో వీరు గెలుపొందడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. విజేతలకు హైదరాబాదు నగరంలోని పార్క్ లేన్ హెూటల్లోని సమావేశం మందిరంలో జరిగిన కార్యక్రమంలో అసోసియేషన్ ఆఫ్ ఆలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ అధ్యక్షులు వి.ఎం.రావు, ఇంటర్నేషనల్ ఫాస్ట్ ప్రెసిడెంట్ అవినాష్ ఓరి, రెండవ వైస్ ప్రెసిడెంట్ మాతి వనన్,మాజీ సౌత్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ సి.బాల చంద్రన్ సైన్స్ క్విజ్ కోఆర్డినేటర్ నవీనశెట్టిగర్ ,ఆంధ్రప్రదేశ్ సైన్స్ క్విజ్ కోఆర్డినేటర్ అల్లాయ్ అండ్ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ ,సౌత్ మల్టిపుల్ చైర్మన్ బొజ్జ మధుసూదన్ తదితరులు సమక్షంలో ఛాంపియన్షిప్ ట్రోఫీని అందజేశారు. రాయపాటి నాగలక్ష్మి, సిడిజి. గిరి పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకలను గెలిపించండి

విశాలాంధ్ర - నందవరం : మార్చిలో జరగబోయే టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహా రెడ్డి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శులు విజేంద్ర, మండల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున కోరారు. సోమవారం నందవరం మండలంలో ముగితి, కనకవీడు, మాచాపురం, ఇబ్రహీంపురం, రైరవాడి,పెద్దకొత్తిలి, వివిధ గ్రామాల్లో విద్యాసంస్థలు ల్లో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేసిందని అన్నారు. సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పి,అధికారంలోకి వచ్చాక సిపిఎస్ రద్దు చేయాలని పోరాడే ప్రభుత్వ ఉద్యోగుల పై ఉక్కుపాదం మోపి, లాఠీ ఛార్జీలు, అక్రమ కేసులు బనాయించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. వీటన్నింటినీ ప్రశ్నించే గొంతుకలను కూడా నొక్కుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కత్తి నరసింహా రెడ్డి ఉపాధ్యాయుల,అధ్యాపకుల ఎదుర్కొంటున్న సమస్యలను నిరంతరం చట్ట సభల్లో గళమెత్తారని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు విజయ్ కుమార్, రవి, కిరణ్, దస్తగిరి, మల్లి పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆదోనిటౌన్ : చట్టసభలలో సమస్యలపై నిరంతరం పోరాడే వారినే గెలిపించుకుందామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ, పట్టబద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు, సీపీఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్, సహాయ కార్యదర్శి ఎ.విజయ్, సిపిఎం నాయకులు, వెంకటేశులు, సిఐటియు నాయకులు లక్ష్మన్న, తిప్పన్న ప్రభుత్వ కార్యాలయాలు తిరిగి ఉపాధ్యాయ, పట్టా భద్రుల ఎమ్మెల్సీలుగా పోటీ చేస్తున్న కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజు గెలుపుకు కృషి చేయాలని కోరారు.

జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూల్ : మంత్రి గుమ్మనూరు జయరాం అనుచరుడు, వైసీపీ మండల కన్వీనర్ వీరేష్ పై తక్షణమే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కె.నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా గౌరవ అధ్యక్షుడు సుబ్బయ్య, జిల్లా గౌరవ సలహాదారులు క్రిష్ణా రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ చంద్ర శేఖర్, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఈ.ఎస్.రాజు, ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. మంత్రి అనుచరుల వ్యాఖ్యలను నిరసిస్తూ.. సోమవారం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలోలో జిల్లా అడిషనల్ ఎస్పీ ప్రసాద్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలూరు లో వైసీపీ కి చెందిన కొంత మంది నేతలు చెరువు భూమిని ఆక్రమించి చదును చేసి ప్లాట్లు వేయడానికి ప్రయత్నిస్తున్నారని, ఈ విషయమై ఆంధ్ర జ్యోతి బ్యూరో కొండప్ప కు వచ్చిన సమాచారం మేరకు కథనం రాయడం జరిగిందన్నారు. ఇందులో ఎవరికైనా ఇబ్బంది కలిగి ఉంటే లీగల్ గా చర్యలు తీయకోవచ్చు అన్నారు. అయితే ఇవేవీ పట్టించుకోకుండా ఎదురుదాడికి దిగడమే కాకుండా ఆంధ్ర జ్యోతి ఎండీ రాధాకృష్ణను, బ్యూరో కొండప్ప ను బండికి కట్టుకొని ఈడ్చుకెళ్తానని హెచ్చరించడం బాధాకరం అన్నారు. నిజాలను నిర్భయంగా రాస్తే.. బెదిరింపులకు పాల్పడడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇటీవల కాలంలో ఈ సంస్కృతి పెరిగిపోయిందని, నిజాలు రాసే జర్నలిస్టుల పైన దాడులు, దౌర్జన్యాలు, బెదిరింపులు పెరిగిపోతున్నాయన్నారు. గతంలో ఇదే ఆలూరులో సూర్య, ప్రజాశక్తి రిపోర్టర్ పై దాడి చేసిన సంగతి తెలిసిందే అన్నారు. ఈ ఘటన మరవకముందే మళ్ళీ మంత్రి అనుచరులు ఆంధ్ర జ్యోతి యాజమాన్యం ను, బ్యూరో పై బెదిరింపులకు పాల్పడడం దారుణమన్నారు. నిజాలు వెలుగులోకి రాక పోతే రౌడీలు, గుండాలు, ఫ్యాక్షనిస్టులు, అవినీతి, అక్రమార్కులదే రాజ్యమవుతుందని అన్నారు. ప్రజాస్వామ్యం బతికి బట్ట కట్టాలి అంటే మీడియా కు స్వేచ్ఛ ఉండాలని అన్నారు. కనుక ఆంధ్ర జ్యోతి ఎండీ, బ్యూరో పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేత వీరేష్ పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జర్నలిస్టుల పై రోజు రోజు కు దాడులు, దౌర్జన్యాలు పెరిగి పోతున్నాయని, దాడుల నివారణకు కఠిన చట్టాలు తీసుకురావాలని కోరారు. గతంలో జర్నలిస్టుల పై దాడులను నియంత్రణకు యాంటీ అటాక్ కమిటీలు ఉండేవని, వాటిని తిరిగి పునరుద్ధరించాలని వారు అడిషనల్ ఎస్పీని కోరారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి అంజి, ఉపాధ్యక్షుడు దస్తగిరి, జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఏబీఎన్ స్టాఫ్ రిపోర్టర్ సుంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యుడు చిరంజీవి, ఆంధ్రజ్యోతి రిపోర్టర్లు గిరి,వెంకటేష్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర - వెల్దుర్తి : జర్నలిస్టుల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠినంగా శిక్షించాలని జర్నలిస్టు నాయకులు అన్నారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ పత్తికొండ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు చందు ఆర్కే న్యూస్ సీఈవో రాచకొండ చంద్రశేఖర్ జర్నలిస్టుల సంఘం మండల అధ్యక్షుడు అమీర్‌భాష, మండల సహాయ కార్యదర్శి సూర్య రిపోర్టర్ రాజశేఖర్, దస్తు, విశాలాంధ్ర రిపోర్టర్ హనుమంతు, తెలుగు ప్రభ రిపోర్టర్ మరన్న, సూర్య వెలుగు రిపోర్టర్ హరికృష్ణ,రిపోర్టర్ రాజు, నబీ రసూల్, తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలన పై ర్యాలీ

విశాలాంధ్ర- కర్నూలు వైద్యశాల : కుష్టువ్యాధిని నిర్మూలించాలని కోరుతూ ప్రభుత్వసర్వజన వైద్యశాల ఆవరణ నుండి కర్నూలు వైద్య కళాశాల వరకు ర్యాలీ సోమవారం ఉదయం నిర్వహించారు. ఈ ర్యాలీని ఉద్దేశించి ప్రభుత్వ సర్వజన వైద్యశాల పర్యవేక్షకులు డాక్టర్ నరేంద్ర నాథ్ రెడ్డి మాట్లాడుతూ కుష్టు వ్యాధి వారి పై సమాజంలో ఏవిధమైన వివక్ష చూపకుండా వారికి తగిన చికిత్స అందిస్తే పూర్తిగా నయం అవుతుందనీ సకల వైద్యం తో అంగ వైకల్యం నివారించవచ్చునని తెలియజేశారు.కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల వున్న వివక్షను, చిన్నచూపును తొలగించి వారిని ప్రధానంగా జన జీవన స్రవంతిలోకి తీసుకురావడానికి అన్ని విధాలా కృషి చేయాలని తెలియజేస్తూ అవేర్నెస్ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వ మెడికల్ వైద్య కళాశాల దగ్గర కుష్టి వ్యాధి నిర్మూలన పై ప్రభుత్వ సర్వజన వైద్యశాల పర్యవేక్షకులు అందరితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమానికి కర్నూలు వైద్య కళాశాల అడిషనల్ డీఎంఈ మరియు ప్రిన్సిపాల్ డా.సుధాకర్, ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డా.ప్రభాకర రెడ్డి, ఆసుపత్రి సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డా.వెంకటేశ్వరరావు, చర్మవ్యాధి హెచ్ఓడి డా.పెంచలయ్య, మెడికల్ హెచ్ఓడిడా.శ్రీరాములు, రేడియాలజీ హెచ్ ఓడి డా.రాధారాణి, హాస్పిటల్ పరిపాలన విభాగపు అధికారి డా.శివబాల నగాంజన్, డా.కిరణ్ వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

సరోజినీ నాయుడు జయంతి వేడుకలు

విశాలాంధ్ర - వెల్దుర్తి : గ్రంథాలయంలో ఈరోజు స్వతంత్ర సమరయోధురాలు, భారతదేశ మొట్టమొదటి మహిళా గవర్నర్ శ్రీ సరోజినీ నాయుడు జయంతి కార్యక్రమాన్ని గ్రంథాలయాధికారిణి కవిత భాయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సరోజినీ నాయుడు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.. స్వతంత్ర పోరాటంలో గాంధీజీ వెంట వేలాది మంది మహిళా కార్యకర్తలతో సరోజినీ నాయుడు ముందు వరుసలో ఉండి ఈ దేశం కోసం ఎంతో పోరాడారని, భారత దేశ స్త్రీల ధైర్యము, తెగువ ,మేధస్సుకు, ఉత్సాహానికి సరోజినీ నాయుడు ఒక ప్రతీకని ప్రతి మహిళా ఆమెను ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఎదగాలని ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి కవిత భాయి తెలిపారు .గ్రంథాల అధికారిణి కవితబాయి గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.